క్లుప్తంగా

పెండింగ్ పనులు పూర్తిచేయాలి


మాట్లాడుతున్న డీఈఓ కె.వెంకటేశ్వరరావు

సోంపేట: మండలంలో విద్యా సంబంధిత పెండింగ్ పనులు వెంటనే పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సోంపేట మండల విద్యావనరుల కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు ఎస్.జోరాడు, జె.కృష్ణంరాజు, ఆదర్శపాఠశాల ప్రిన్సిపల్ చిన్నాజీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం


మాట్లాడుతున్న పార్టీ నాయకులు

కోటబొమ్మాళి: టెక్కలిలో ఆదివారం వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని కోటబొమ్మాళి మండల పార్టీ కన్వీనర్ సూక సత్తిరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లేశ్వరరావు కోరారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి అందరూ కృషిచేయాలని కోరారు.

సైనిక పాఠశాలకు అనంతగిరి విద్యార్థి ఎంపిక


బి.సాయిచైతన్య

వజ్రపుకొత్తూరు: భారత ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ నిర్వహించిన సైనిక్ స్కూల్ ప్రవేశపరీక్షలో అనంతగిరికి చెందిన బందాపు సాయి చైతన్య ప్రతిభ కనబరిచి ఎంపికయ్యాడు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో 9వ తరగతిలో ప్రవేశానికి ఆల్ ఇండియాలో 5264వ ర్యాంక్ సాధించి కేరళలోని ఖజకోటం సైనిక పాఠశాలలో చదివేందుకు అర్హత సాధించాడు. సాయి చైతన్య తండ్రి బందాపు గణపతిరావు, ఇండియన్ ఆర్మీలో సుబేదార్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

మున్సిపల్ డైరీల ఆవిష్కరణ


డైరీలు ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

ఇచ్ఛాపురం: స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం ఏపీ మున్సిపల్ మినిస్టీయల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ డైరీలను సంఘ అధ్యక్షుడు ఎస్.కృష్ణమోహన్‌రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, మున్సిపల్ సిబ్బంది సీహెచ్ లక్ష్మణరావు, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

తెప్పలకు శతావధాన ప్రాశ్నిక పురస్కారం


సత్కారం అందుకుంటున్న కృష్ణమూర్తి

కాశీబుగ్గ: ఒడిశా రాష్ట్రం రాయగడలోని కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ఉత్కళాంధ్ర బ్రాహ్మణ సేవాసమాజం 27వ వార్షికోత్సవం సందర్భంగా పలాసకు చెందిన జనజాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి ప్రాశ్నికుని పురస్కారం అందించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తిని లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ ఏ.గోపాలరావు తదితరులు శుక్రవారం అభినందనలు తెలిపారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి


పరీక్ష కిట్లు అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: విద్యార్థి దశలో పది పరీక్షలు కీలకమని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని గరుడభద్ర సర్పంచ్ గూడ గిరిజ, పార్టీ నాయకులు గూడ ఈశ్వరరావు అన్నారు. గరుడబద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులు కిట్లు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దిలీప్‌కుమార్ సాహు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొమ్మల కోసం వెళ్లిన వ్యక్తి అదృశ్యం

టెక్కలి రూరల్: మండలంలోని బొరిగిపేట పంచాయతీ వంగర గ్రామంలో పులిబంద చిరంజీవి అనే వ్యక్తి మేకలు తినే కొమ్మలు తెచ్చేందుకు వెళ్లి అదృశ్యమయ్యాడు. రెండు రోజులు వెతికినా కనిపించకపోవడంతో శుక్రవారం టెక్కలి పోలీసులకు సమాచారం అందించినట్లు గ్రామస్తులు తెలిపారు.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


కవిటి: బొరివంకలో సచివాలయం ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు


కవిటి: నెలవంకలో వెల్‌నెస్ సెంటర్ ప్రారంభించిన నాయకులు


ఇచ్ఛాపురం రూరల్: డొంకూరులో బీచ్‌రోడ్డు పనుల కోసం శిలాఫలకం ఆవిష్కరిస్తున్న నాయకులు

కవిటి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామసచివాలయాల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి బొరివంకలో నూతనంగా నిర్మించిన గ్రామసచివాలయ భవనాన్ని ప్రారంభించారు. బొరివంకలో బెంతొ ఒరియాకులస్తుల సామాజిక భవనం, లొళ్లపుట్టుగలో రూ.5లక్షల 15వ ఆర్థికసంఘం నిధులతో బస్‌షెల్టర్‌ను, నెలవంకలో గ్రామసచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్లను కూడా ప్రారంభించారు. నెలవంకలో 42 మంది లబ్ధిదారులకు జగనన్న కాలనీ ఇళ్లపట్టాల్ని పంపిణీ చేశారు. కొరికానపుట్టుగలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్సీ నర్తు రామారావు శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ 15 వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.3లక్షల వ్యయంతో ఈ పనులు చేపడుతున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో నేతలు కడియాల ప్రకాష్, ఎస్.బాబూరావు, శ్రీరాంప్రసాద్, సతీష్, పి.శేఖర్, బల్లెడ కామేశ్వరరావు, గౌతమికుమార్ మోహన్‌రెడ్డి, దువ్వు కృష్ణారెడ్డి, దుక్క దూదమ్మ, పాపారావు, ఇందుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ అన్నారు. శుక్రవారం డొంకూరు మత్స్యకార గ్రామంలో రూ.10లక్షల ఉపాధి నిధులతో బీచ్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. రూ.5లక్షలు జెడ్పీ నిధులతో చర్చికి ప్రహరీ, జెడ్పీ నిధులు రూ.5లక్షలతో అంగన్‌వాడీ భవనం నిర్మాణం పనులు కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ బోర పుష్ప, జెట్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సర్పంచ్ బుద్ధ మోహనాంగి కళ్యాణ్, ఏఎంసీ చైర్మన్ ఎన్.బాబూరావు, బుద్ధ కళ్యాణ్, సల్ల దేవరాజు, కారంగి మోహనరావు, దక్కత నూకయ్యరెడ్డి, కీలు ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాలల వార్షికోత్సవాలు


అంబుగాంలో ఉపాధ్యాయుడు వైంకుఠరావును సన్మానిస్తున్న దృశ్యం

మందస: మండలంలోని అంబుగాం, బహడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. బహడపల్లిలో ఎంపీపీ డొక్కరి దానయ్య మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అంబుగాంలో 2003–04 పదో తరగతి బ్యాచ్ డాక్టర్ అబ్దుల్‌కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సీనియర్ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు శాంతిప్రియ, హెచ్‌ఎంలు అంబటి కృష్ణమూర్తి, సీతమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణతో ఆరోగ్యం


పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ బోర పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న వైఎస్సార్ పోషణ అభియాన్ కిట్లు ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. శుక్రవారం టి.బరంపురం అంగన్‌వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు పోషణ కిట్లు అందజేశారు. అనంతరం అంగన్‌వాడీ భవనం పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట


షట్టర్లు ప్రారంభిస్తున్న సాయిరాజ్, దాస్

సోంపేట: రాష్ట్రంలో రైతు సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నాయకుడు పిరియా సాయిరాజ్ అన్నారు. రుషికుద్ద గ్రామంలో రూ.30 లక్షలు డీఎంఎఫ్ నిధులతో పునర్నిర్మించిన బీలబట్టి షట్టర్‌ను ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్‌తో కలిసి సాయిరాజ్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కర్రి కామేశ్వరరావు, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, ఎస్సీ సెల్ కార్యదర్శి నగిరి బెనర్జి, సంది రాజు, సంది లక్ష్మీనారాయణ, బైపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య


పరీక్ష సామగ్రి అందజేస్తున్న చైర్మన్ రామారావు

మందస: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలిస్తున్నాయని వీరగున్నమ్మపురం సర్పంచ్ కర్రి గోపాలకృష్ణ, కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం చైర్మన్, వైఎస్సార్ సీపీ నేత సాప రామారావు, ఎస్ఓ రఘుపాత్రుని వాసంతి అన్నారు. వీరగున్నమ్మపురం కేజీబీవీలో శుక్రవారం విద్యార్థినులకు చైర్మన్ రామారావు అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేళ్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు లలితకుమారి, లావణ్య, ఇంద్రావతి, మీనా, భవాని, భాగ్యలక్ష్మి, సంతోషి, గుణవతి, డిల్లేశ్వరి, అశ్విని, పావని, శాంతిప్రియ పాల్గొన్నారు.

చట్టాలను గౌరవించాలి


అవగాహన కల్పిస్తున్న జిల్లా బాలల రక్షణ విభాగం కౌన్సిలర్ సీతారాములు

వజ్రపుకొత్తూరు రూరల్: ఆచార సంప్రదాయాలు, కుల కట్టుబాట్లుతో పాటు చట్టాలను కూడా ప్రతిఒక్కరూ గౌరవించాలని జిల్లా బాలల రక్షణ విభాగం కౌన్సిలర్ ధర్మాన సీతారాములు అన్నారు. నువ్వలరేవులో సామూహిక వివాహాలు జరుగుతున్న నేపథ్యంలో సర్పంచ్ ముVవ్వల యాజ్ఞా అధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీఓ ఎస్.శార్వాణీ, సూపర్‌వైజర్ పి.గంగమ్మ, బాలల రక్షణ విభాగం సోషల్ వర్కర్ జనార్దన, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అధికారులే కీలకం


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కవిటి: ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అధికారుల పాత్ర కీలకమని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. శుక్రవారం కవిటి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కడియాల పద్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను అధికారులు చదివి వినిపించారు. పలువురు ప్రజాప్రతినిధులు వివిధ అంశాలపై అధికారులను ప్రశ్నించారు. సమావేశంలో తహశీల్దార్ ఎం.లక్ష్మీ, ఎంపీడీఓ కె.శ్రీనివాసరెడ్డి, పలువురు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం


మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ కిషోర్

టెక్కలి: సామాజిక అంశాలపై విద్యార్థులంతా గ్రామీణులపై చైతన్యం చేయాలని వైస్ ఎంపీపీ ఎం.కిషోర్ సూచించారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్-2 ఆధ్వర్యంలో రావివలసలో నిర్వహిస్తున్న ప్రత్యేక జాతీయ సేవా పథకం శిబిరం శుక్రవారంతో ముగిసింది. అనంతరం క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, వైస్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌కుమార్, అధ్యాపకులు ఎం.దుర్యోధనరావు, ఉపాధ్యాయులు పి.మల్లేశ్వరరావు, టి.ధర్మారావు, ఎన్.సింహాచలం, సిహెచ్.జయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ పీఓ లు కె.గొల్ల, వి.ల్యూక్‌పాల్ పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

టెక్కలి రూరల్: నందిగాం మండలం హుకుంపేట గ్రామానికి చెందిన వివాహిత దాసరి జగదాంబ(48) శుక్రవారం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు టెక్కలి పోలీసులు తెలిపారు. జగదాంబ కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. గురువారం సాయంత్రం బాధ భరించలేక టెక్కలి మండలం రావివలస సమీపంలోని చెరువు వద్ద పురుగుల మందుతాగదింది. స్థానికులు గుర్తించి టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో శ్రీకాకుళం రిమ్స్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తమ్ముడు పాలిన వెంకట్రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టెక్కలి పోలీసులు కేసు నమోదు చేశారు.

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్


ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు

కంచిలి: మండల కేంద్రం కంచిలిలో పోలీసులు శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎస్ఐ పి.రాజేష్ ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ బలగాలు, పోలీసులు మెయిన్‌రోడ్డు, గొల్లకంచిలి గ్రామ వీధుల్లో కవాతు చేపడుతూ శాంతియుత ఎన్నికలకు అందరూ సహకరించాలని కోరారు.

17న కంటి వైద్య శిబిరం

కాశీబుగ్గ: కాశీబుగ్గలోని మమత తల్లీ పిల్లల హాస్పిటల్, బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ వెనుక ప్రాంతంలో ఈ నెల 17న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పలాసలోని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఏపీ రిటైర్డ్ ఉద్యోగులకు, ఫ్యామిలీ పెన్షనర్లకు, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

నేడు మున్సిపల్ సమావేశం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని డోకులపాడులో శుక్రవారం 43 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఇంటి పట్టాలను సర్పంచ్ వడ్డి సరిత అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొయిరి భాగ్యలక్ష్మి, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ వడ్డి కరుణాకర్, పార్టీ నాయకులు కె.ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని న్యూకాలనీ సచివాలయంలో 13వ వార్డు, 21వ వార్డులకు చెందిన లబ్ధిదారులకు మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, కౌన్సిలర్ పప్పల ప్రసాద్‌లు ఇళ్ల పట్టాలు అందజేశారు.

వినియోగదారుల చట్టాలపై అవగాహన

టెక్కలి: వినియోగదారుల రక్షణకు రూపకల్పన చేసిన చట్టాలపై విద్యార్థి స్థాయి నుంచే అవగాహన పెంచుకోవాలని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌కుమార్ సూచించారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కళాశాలలో అర్థశాస్త్రం, కామర్స్ విభాగాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించి రక్షణ చట్టాలు, కల్తీల నిరోధం, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎ.రామారావు, బి.హేమరాజు, ఎల్.లోకేశ్వరరావు, సింహాచలం, గిరీష్ పాల్గొన్నారు.

టీడీపీకి డాక్టర్ కృష్ణారావు రాజీనామా

వజ్రపుకొత్తూరు: తెలుగు దేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేస్తున్నట్లు పూండికి చెందిన టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార సభ్యుడు, పార్టీ బీసీ సెల్ మాజీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దున్న కృష్ణారావు ప్రకటించారు. శుక్రవారం పూండిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ నియోజకవర్గ నాయకురాలి నిరంకుశ పోకడలకు నిరసనగా రాజీనామా చేసినట్లు చెప్పారు. ఏళ్ల తరబడి పార్టీకి సేవలందించినా గుర్తింపు లేదన్నారు. టీడీపీ పాలనలో నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని, ప్రస్తుతం పలాస నియోజకవర్గ అభివృద్ధికి , ప్రజల సంక్షేమానికి కృషి చేసిన వారితో నడవాలని నిర్ణయం తీసుకున్నానని, త్వరలో మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాసుల అభిప్రాయం మేరకు నిర్ణయం ప్రకటిస్తానని తెలిపారు.

రైతులకు అండగా జగనన్న ప్రభుత్వం


రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

మందస: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతులను ఆదుకుంటూ వారికి వెన్నుదన్నుగా నిలుస్తోందని రాష్ట్ర పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గిరిజన ప్రాంతమైన కొండలోగాంలో రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌బీకేల ఏర్పాటుతో రైతులకు భరోసా దక్కిందన్నారు. అన్ని సదుపాయాలు కల్పించి పూర్తిస్థాయి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ సవర రోజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, టంగరపుట్టి, కుసుమల సర్పంచ్‌లు సవర నవిత, సవర సుధాకర్, ఎంపీటీసీ సవర ఢిల్లేశ్వరి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ విభాగం ఉపాధ్యక్షుడు సవర డొంబురు, జనరల్ సెక్రటరీ సవర సందేశు, నాయకులు సవర బాలకృష్ణ, సవర ఢిల్లేశ్వరరావు, సవర నీలకంఠం, కామయ్య, నాగేశ్వరరావు, సవర హడ్డి, వసంత్, శాంతమ్మ, మికాయిల్, సోమేశు, వెంకటరావు, ఈశ్వరరావు, నాగేశ్వర బృందావన్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి ప్రణాళికలు


మాట్లాడుతున్న కోఆర్డినేటర్ శ్రీనివాస్

టెక్కలి: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి పాలకవర్గం ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించాలని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో ఆపరేటివ్ మేనేజ్‌మెంట్ ఆంధ్రా, తెలంగాణ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్ఎల్ఎన్‌టీ.శ్రీనివాస్ కోరారు. టెక్కలి డివిజన్ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గం, సీఈఓ, ఇతర సిబ్బందితో శుక్రవారం టెక్కలిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాల నిబంధనల ప్రకారం సభ్యుల ఆర్థిక పురోగతికి పాలకవర్గం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సరళతరమైన రుణ విధానాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక మార్పులతో ఆదాయ వనరులు పెంచుకునేలా సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. సహకార సంఘాల ప్రాసెసింగ్, మార్కెటింగ్ కార్యక్రమాలు చేపట్టేలా ఆర్థిక సంవత్సరంలో ప్రణాళికలు రూపొందించాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ వరప్రసాద్, కో ఆపరేటివ్ జాయింట్ రిజిస్ట్రార్ డి.సుబ్బారావు, డిప్యూటీ జీఎం సునీల్, బ్రాంచ్ సిబ్బంది, దిమిలాడ పీఏసీఎస్ చైర్‌పర్సన్ బి.మధు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి కృషి


దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: గిరిజనుల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు శాశ్వత హక్కు కల్పించారని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. బెంతు ఒరియాలు, బోయ, వాల్మీకిలను ఎస్టీలో చేర్చవద్దని డిమాండ్ చేస్తూ గిరిజన, ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో టెక్కలిలో శుక్రవారం నిర్వహించిన ఒక్క రోజు నిరసన దీక్షను దువ్వాడ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు వ్యతిరేకంగా ఉన్న నిర్ణయాలు గత టీడీపీ హయాంలో రూపకల్పన చేసినవేనని గుర్తు చేశారు. గిరిజనుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి బందపల్లి రాకేష్, స్థానిక జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు బి.తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు సత్కారం


సత్కారం పొందిన వలంటీర్లతో వార్డు కౌన్సిలర్ పరపటి మంజులతరెడ్డి

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలోని తురకవీధి సచివాలయం పరిధిలో వలంటీర్లకు వార్డు కౌన్సిలర్లు శుక్రవారం ఘనంగా సత్కరించారు. సచివాలయ ఆవరణంలో కౌన్సిలర్ పరపటి మంజులతరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. అనంతరం వలంటీర్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు పరపటి కోటి, కిరణ్‌బెహరా, ఎండీ షఫీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉద్దానం సమస్యలకు శాశ్వత పరిష్కారం


రహదారి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

మందస: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలోనే ఉద్దానం అభివృద్ధి చెందిందని, సమస్యలకు శాశ్వత పరిష్కారం దక్కిందని ఎంపీపీ డొక్కరి దానయ్య అన్నారు. లొహరిబందలో రూ.30లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. సర్పంచ్ రాపాక జానకమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా యువజన కార్యదర్శి రాపాక శేషగిరిరావు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ అందాల శేషగిరి, పీఏసీఎస్ చైర్మన్ సాత్ర ఢిల్లేశ్వరరావు, ఎంపీటీసీ కొరికాన సుమలత, పార్టీ అధ్యక్షుడు ధర్మాన దువ్వయ్య, నాయకులు బద్రి కూర్మారావు, అడతాల కుమారస్వామి, ఎం.వల్లభరావు, గిరీశం, అప్పలస్వామి, లక్ష్మయ్య, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి పరామర్శ


కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు శ్రీనివాసనగర్‌లో మామిడి లక్ష్మణరావు ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శుక్రవారం పరామర్శించారు. లక్ష్మణరావు తల్లి మామిడి పార్వతమ్మ, సోదరుడు మామిడి చిరంజీవులుకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, జిల్లా షీప్ అండ్ గోట్ చైర్మన్ రాపాక చిన్నారావు యాదవ్, కౌన్సిలర్ సనపల సింహాచలం, బల్ల శ్రీను, మార్పు యుగంధర్ పాల్గొన్నారు.